# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 6 -11-2025 | పేజీలు :5




మరిన్ని చిత్రలు 6 వ పేజీలో





# శోభాయమానం నరసింహుని రథోత్సవం

- కమనీయం... రమణీయం.. నేత్ర పర్వం..
- గోవింద నామ స్మరణతో మార్మోగిన నింబాచలం::
- దర్శనం కోసం బారులు తీరిన భక్తులు..
- రథోత్సవం లో పాల్గొన్న ప్రముఖులు

**భీమ్ గల్, నవంబర్ 5 ప్రజాజ్యోతి:** జిల్లాలో ప్రసిద్ది చెందిన పుణ్యక్షేత్రమైన నింబాచల క్షేత్రంపై బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహుని రథోత్సవం ( జాతర ) కన్నుల పండువగా కొనసాగింది.అక్టోబర్ 27 నుండి కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కార్తిక మాస ఉత్సవాలు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో అత్యంత ప్రతిష్టమైన స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నంబిలింబాద్రి కుటుంబీకులు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మధ్య రథ ప్రతిష్ట గావించారు. శ్రీమన్నారాయణుడిని ఆహ్వానించి షోడశోపచారములు నిర్వహించారు.రథ ప్రథమ స్థలంలో గరుత్మంతునికి ప్రాణ ప్రతిష్ట చేశారు. రథ చక్రాల్లోకి వాయు పుత్రుడిని ఆహ్వానించారు. రథశక్తి, హోమము శాంతి హోమము నిర్వహించి తక్షకుడిని, కర్కోటకుడిని ఆహ్వానించారు.

2 లో

# శోభాయమానం నృసింహుని రథోత్సవం.

రథ ప్రతిష్ఠ సంపూర్ణ ఫలం కోసం హెూమము, పూర్ణాహుతి అగ్ని హెూత్రునికి పూజలు జరిపారు. రంగు రంగుల పూలు, విద్యుత్ దీపాలతో స్వామివారి రథాన్ని అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వర్ణాలంకృతుడైన శ్రీ లక్ష్మీ నరసింహుని ఉత్సవ విగ్రహాలను రంగు రంగుల పూలతో అలంకరించిన పల్లకిలో మంగళవాయిద్యాలు, డప్పుల చప్పుళ్లు మోగుతుండగా మంగళహారతులు వెంటరాగ రథం చుట్టు ప్రదక్షిణ గావించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహుల విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నంబిలింబాద్రి అష్ట దిక్కులకు బలి ప్రధానం గావించారు. గోవింద... గోవింద అంటూ భక్తుల జయ జయ ద్యానాల మధ్య స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

**తరలి వచ్చిన భక్త జనం,బీ**

ప్రతి ఏటా కార్తిక మాసంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే రథోత్సవ కార్యక్రమానికి వివిద ప్రాంతాల నుండి అశేష భక్తులు తరలివచ్చారు.

**రాత్రి నుండే దర్శనానికి బారులు తీరిన భక్త జనం:**

కార్తిక మాస బ్రహ్మోత్సవాలలో నిర్వహించే రథోత్సవం సందర్భంగా గర్భాలయంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహులను దర్శించుకునేందుకు రాత్రి నుండి భక్తులు బారులు తీరారు. అత్యంత భక్తి శ్రద్ధలతో గర్భాలయంలో కొలువైన స్వర్ణాలంకార భూషితుడైన శ్రీ లక్ష్మీ నరసింహులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న స్వామిని దర్శించుకుని భక్తులు తన్మయత్వం చేందారు. గర్భాలయంలోని శ్రీ లక్ష్మీ నరసింహులను రంగు రంగుల పూలు, స్వర్ణాభరణాలతో అర్చకులు అలంకరించారు.



**బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు:**

రథోత్సం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో భీమ్ గల్ సీఐలు సత్యనారాయణ గౌడ్ ,శ్రీధర్ రెడ్డి, సురేష్ ఎస్సైలు సందీప్,రాము, వినయ్ రెడ్డి, రాజేశ్వర్ అద్వర్యంలో పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు. గర్భాలయంలోని మెట్ల మార్గం ద్వారా దర్శనానికి వెల్లే భక్తుల క్రమబద్దీకరణ నుండి రథోత్సవం ముగిసే వరకు బందో బస్తు చర్యలను పకడ్బందిగా నిర్వహించారు.

**రథోత్సవం లో పాల్గొన్న ప్రముఖులు**

.ఈ రథోత్సవం కార్యక్రమం లో కేంద్ర పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బాల్కొండ కానిస్టెన్సీ బీజేపీ ఇంచార్జ్ డాక్టర్.రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బాల్కొండ కానిస్టెన్సీ బీజేపీ ఇంచార్జ్ డాక్టర్. ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ,డాక్టర్. మధు శేఖర్,మాజీ జడ్పిటీసీ చౌట్ పల్లి రవి, మాజీ ఎంపిపి కన్నె సురేందర్, కె.ఎస్ రవీందర్, మూడేడ్ల జితేందర్, విడీసీ ప్రెసిడెంట్ నీలం రవి, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బోదిరే స్వామి, కాంగ్రెస్ నాయకులు గోపాల్ నాయక్, జె జె నర్సయ్య, పర్స అనంతరావు, బీజేపీ మండల ప్రెసిడెంట్ అరే రవీందర్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ యోగేశ్వర నర్సయ్య, బీజేపీ పట్టణ ప్రెసిడెంట్ కనికరం మధు, సంఘం అనిల్, మల్కాన్నగారి మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

# జొన్న రొట్టెతో ఉపాధి పొందుతున్న మహిళలు

**జొన్న రొట్టెతో ఆరోగ్యం పదిలం**

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 26 (ప్రజా జ్యోతి):** జొన్న రొట్టెతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్న మన పూర్వీకుల నుంచి వస్తున్న నమ్మకం. ఒకప్పుడు జొన్న రొట్టె, మక్కా రొట్టె కేవలం పేదల ఆహారంగా ఉండేది. అందరూ అన్నం తినడం అలవాటు చేసుకోవడంతో క్రమేనా జొన్న రొట్టెల వినియోగం తగ్గింది. కొంతమంది చాలా సంవత్సరాలుగా అన్నానికి బదులు జొన్న రొట్టె తినడంతో వారు ఆరోగ్యంగా ఉంటున్నారు. ప్రస్తుతం అందరు కూడా జంక్ ఫుడ్ తినడానికి అలవాటు పడుతున్నారు. నాసిక రకమైన నూనెలు రసాయనాలు కలిపి వంట పదార్థాలను తిని ప్రజలు తమ ప్రాణాల ను పణంగా పెడుతున్నారు. మారుతున్న కాలం ఆరోగ్య పరిస్థితుల దృశ్య, ప్రజలు తిరిగి సాంప్రదాయ ఆహారం తినడానికి ఆసక్తి చూపుతున్నారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం జొన్న రొట్టెలు తింటూ ఆరోగ్య పై శ్రద్ధ తీసుకుంటున్నారు.

**వ్యాధిగ్రస్తులకు దివ్య ఔషధం**

జొన్న రొట్టె వ్యాధిగ్రస్తులకు దివ్య ఔషధంగా పనిచేస్తుంది. పోషకాలు సమృద్ధిగా కలిగిన ఆహారంగా జొన్న రొట్టె ప్రత్యేకత. మధుమేహం ఉన్నవారికి ఇది చక్కని భోజనం 100 గ్రాముల జొన్నలో 104 గ్రాముల ప్రోటీన్స్ ఉంటాయి. మానవ శరీరానికి ప్రతిరోజు అవసరమైన ఫైబర్ జొన్న రొట్టె అందిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. జొన్నలో ఐరన్, క్యాల్షియం, విటమిన్ బి, మినరల్స్ వంటివి ఉంటాయి. జొన్న రొట్టె తినడంలో బరువు తగ్గడం, జీర్ణ క్రియ మెరుగుపడడం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్కు పెట్టవచ్చు.

**రొట్టెల తయారీలో ఉపాధి పొందుతున్న మహిళలు**

జొన్న రొట్టెల తయారీలో మహిళలు ఉపాధి పొందుతున్నారు. సిరికొండలో సాయంత్రం ఐదు గంటల నుండి జొన్న రొట్టెలను మహిళలు, తెలంగాణ చౌరస్తాలో జొన్న రొట్టె, మక్కా రొట్టె 20 రూపాయలకు విక్రయిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. మొత్తానికి జొన్న రొట్టె అటు ఆరోగ్యం ఇటు ఉపాధిని కల్పిస్తుంది. ప్రభుత్వం సహాయం చేస్తే జొన్న మొక్క రొట్టెలు చేసే మిషన్ కనుక్కొని ప్రజలకు సరసమైన ధరకు విక్రయిస్తానని దండుగ నర్సవ్వ తెలిపారు.





# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార

**ప్రజా జ్యోతి నవంబర్ 5 నిజామాబాద్ జిల్లా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు 364 బూత్ నంబర్ గౌతంపురి కాలనీ లో ఉమ్మాజీ నరేష్ చె ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి, మరియు యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుస్తే చేసే అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరీ వినోద్ వినోద్ నట్టా తిరుపతి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న డాక్టర్ మధు శేఖర్



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 5 :** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో జాతర సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని భీమ్గల్ వాసుడైనటువంటి ఎంజే హాస్పిటల్ అధిపతి డాక్టర్ మధు శేఖర్ తన సిబ్బందితో ఎంజి అశోక్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం జరిగింది. పాల్గొన్నవారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్రి స్వామి మరియు పట్టణ అధ్యక్షులు జయ జయ నరసయ్య ఎస్సీసీ అధ్యక్షులు పర్స్ అనంతరావు సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం లారీ బోల్తా

**ఇందల్వాయి, నవంబర్ 05,( ప్రజా జ్యోతి న్యూస్ ):** మండల కేంద్రంలోని ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ బుధవారం బోల్తా పడింది. ఈ సందర్భంగా టోల్ ప్లాజా వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. సిరికొండ మండలం చీమనుపల్లి కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తీసుకొని లారీ నిజామాబాదుకు బయలుదేరింది. టోల్ ప్లాజా వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేనట్లు స్థానికులు తెలిపారు.

# అమరవీరుల వర్ధంతి సభ

ఇందల్వాయి, నవంబర్ 05,( ప్రజా జ్యోతి న్యూస్ ): ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ అమరవీరులు పోరాట స్ఫూర్తితో పోరాడుదామని మాస్‌లైన్ పార్టీ మండల కార్యదర్శి మురళి బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి,భుక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు.. ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు ,కార్మిక , యువజన పరిష్కారం కాలేదని పేదరికం దేశంలో తాండవిస్తుందని ధరల పెరుగుతున్నాయని, నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు.విద్య, వైద్యం, సాగు రంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్రం లో మోడీ నాయకత్వం బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ వారు




చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా దేశంలో మతకలహాలను దూరం అహంకారాన్ని రెచ్చగొడుతూ అధికార పబ్బాన్ని కాపాడుకుంటున్నారని ఆ ఫలితంగా దేశము అభివృద్ధి కుంటుపడుతుందని దేశ సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ముఖ్యంగా యువతీ యువకులు నేడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని. సాగు రంగం సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో లాలయ్య, కిషన్, నారాయణ, మమత,గంగాధర్,నరేష్, సురేష్, గంగాధర్, ఇమ్రాన్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసి పూజలు జరిపిన మహిళలు

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్), 05: ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో తులసి పూజలు నిర్వహించారు. ఇందల్వాయి గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి మందిరంలో ఘనంగా తులసి పూజలు జరిపారు తులసి చెట్టుకు నైవేద్యం సమర్పించి అక్షింతలు సమర్పించారు.తులసి పూజలు శుభపరిమానమని మహిళలు తెలుపుతూ ఉంటారు. కుటుంబాలలో అంత మంచే జరిగి అందరు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని తులసమ్మ నుప్రార్థించినట్లు తెలిపారు.తులసి పూజ యొక్క ప్రాముఖ్యత, విధానం ఇటీవల జరిగిన పండుగల గురించి ముఖ్యంగా,తులసిని లక్ష్మీదేవి స్వరూపంగా భావించి, ప్రతిరోజూ పూజించాలని కార్తీక మాసంలో తులసి వివాహం క్షీరాబ్ధి ద్వాదశి వంటి పండుగలను ఘనంగా నిర్వహించాలని శాస్త్రాలు తెలుపుతుంటాయి. ప్రాముఖ్యత: హిందూమతంలో తులసిని అత్యంత పవిత్రమైన మొక్కగా,లక్ష్మీదేవికి ప్రతిరూపంగా భావిస్తారు. దీనిని పూజించడం వల్ల ఐశ్వర్యం, ఆనందం, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు. అలాగే, ఇది విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. ఆచారాలు: ప్రతిరోజూ ఉదయం



సాయంత్రం తులసి కోట వద్ద దీపారాధన చేయడం, నీళ్లు పోయడం, ప్రదక్షిణ చేయడం వంటివి శుభప్రదమని భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంటికి దుష్ట శక్తులు దూరంగా ఉంటాయని నమ్మకం.పండుగలు కార్తీక ద్వాదశి: కార్తీక మాసంలో వచ్చే ద్వాదశి రోజున ఉసిరి కొమ్మతో తులసిని పెళ్లిచేసి పూజించడం సంప్రదాయం. దీనిని 'తులసి వివాహం' అని కూడా అంటారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాల్లో భాగంగా ద్వాదశి తులసి పూజలు వైభవంగా నిర్వహించారు. ఔషధ గుణాలు: తులసికి అనేక ఔషధ గుణాలున్నాయని, జలుబు, తలనొప్పి, జీర్ణ సమస్యలు వంటి వాటికి నివారణగా పేర్కొంటారు.

# ధర్పల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నిజామాబాద్ రూరల్: నవంబర్, 5 (ప్రజా జ్యోతి): ఎన్నికల్లో వెనుకబడిన బలహీణ వర్గాల వారికి బీసి రిజర్వేషన్ కల్పించాలని, ధర్పల్లి మండల జేఏసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముఖ్య అతిథులుగా మానవ హక్కుల వేధిక జిల్లా అధ్యక్షురాలు సరిత పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి సరిత మాట్లాడుతూ.. రానున్నా స్థానిక ఎన్నికలలో వెనుకబడిన, బడుగు బలహీణ తరగతుల కుటుంబాల నుండి ఎన్నికలలో నిలబడితే, ప్రజలు యువకులు ప్రతి ఒక్కరూ బిసి కులాలు ప్రతీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి. రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకు వెనుక బడిన బలహీన వర్గాల తరగతుల ఉద్యమాలు, ప్రతీ గ్రామంలో చేపట్టి, బీసిలకి 42% శాతం కచ్చితంగా రానున్న ఎన్నికలలో అవకాశం కల్పించాలని, బీసి అన్ని వర్గాల నాయకులు పోరాడుతే, హైకోర్టు నుండి ఖచ్చితంగా వెనుకబడిన తరగతులకు మద్దతుగా జీవో తీసుకొచ్చి న్యాయస్థానం తీర్పు ప్రకటించే వరకు ఉద్యమం ఆపవద్దని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కార్యవర్గాన్ని తత్కాలికంగా ఎన్నుకున్నారు. ధర్పల్లి బీసీ జేఏసీ కన్వీనర్ సంబేటి సుమన్, కో కన్వీనర్ చెలిమేల నర్సయ్య, సభ్యులు మంచికంటి ప్రశాంత్, బాలయ్య, మచ్చ రఘురాం, డాక్టర్ ఆనంద్, ఎల్ సతీష్ గౌడ్ (దుబ్బాక్) రేకులపల్లి కిరణ్ గౌడ్, గోవింద్ పల్లి కనకం రాజేందర్ లను రౌండ్ టేబుల్ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది.





# సుదర్శన్ రెడ్డిని సన్మానించిన సిరికొండ మండల బంజర సంఘం అధ్యక్షుడు

నిజామాబాద్ రూరల్: నవంబర్, 5 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా ఎన్నుకోబడ్డ సుదర్శన్ రెడ్డి ని, బుధవారం హైదరాబాదు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన సిరికొండ మండల బంజర సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మా బంజరాలకు అన్నివేళలా మీ సహాయ సహకారాలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, నాగేష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి, డెలిగేట్ శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, సిరికొండ మండల బంజారా సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సెక్రటేరియట్‌లో సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేభూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్: నవంబర్, 5 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డిని సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి. కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, ఐసీ డి ఏం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లిసాయరెడ్డి మాజీఎంపీపీ రాజన్న, మాజీసర్పంచ్ చిన్నసాయరెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.



# గర్గుల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో క్విజ్ కాంపిటేషన్

**కామారెడ్డి రూరల్ నవంబర్ 5 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం టి షాట్ టీఎస్ గమ సంయుక్తంగా కామారెడ్డి గర్గుల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 4 11 2025 నాడు మండల స్థాయిలో కామారెడ్డి మండల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మరియు నిర్వహించడం జరిగింది జడ్పిహెచ్ఎస్ గర్గుల్లో కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలంలోని 18 ఉన్నత పాఠశాలల విద్యార్థులు అత్యంత ఉత్సవంగా పాల్గొన్నారు గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రకటించడం జరిగింది వ్యాసరచన పోటీలలో వై శృతి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ కామారెడ్డి ఉపన్యాసం సాన బేగం జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కామారెడ్డి క్విజ్ హర్షిత్ జడ్పీహెచ్ఎస్ వడ్లూరు బహుమతులు గెలుపొందారు ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్



బిసి ఏబీ అధ్యక్షుడు లింగం ఎల్లయ్య టిఆర్టియు మండల బాధ్యులు స్వామి సిఆర్పిలు రాములు కాళిదాస్ శంకర్ సురేష్ శ్యామ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నగరేశ్వర స్వామి ఆలయంలో జ్వాలాతోరణం

**బిబిపేట్ మండల ప్రజా జ్యోతి నవంబర్ 5:** బిబిపేట మండల కేంద్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం ఏడు గంటలకు ప్రతి సంవత్సరం లాగా ఆలయంలో శ్రీ నగేశ్వర స్వామి సమేత గౌరీ గంగాదేవి దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం జ్వాలాతోరణం వెలిగించి జ్వాలతోరణం మధ్యలో భక్తులందరూ నడిచి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్యాం సుందర్ శర్మ మాట్లాడుతూ ఈ పవిత్ర కార్తీక పౌర్ణమి రోజున జ్వాలాతోరణ దర్శనం చేసుకున్న వారికి ఎలాంటి కష్టాలు రావని రుణ బాధ విముక్తి జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులు 2500 కార్తీక దీపాలను వెలిగించడం



జరిగింది. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు వాసవి క్లబ్ సభ్యులు మరియు వాసవి మహిళలు పూర ప్రముఖులు గ్రామ పెద్దలు బిబిపేట మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనారు.



## ఉభయ ఆలయాలలో కార్తీక శోభ

**రామారెడ్డి నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ ఆలయాలలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్ర రాజరాజేశ్వర ఉభయ ఆలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో అంగరంగ వైభవంగా స్వామివారి సన్నిధిలో లక్ష దీపార్చన కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో లక్ష దీపాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని ఆలయ ప్రాంగణంలో మహిళలు ప్రమిదలను వెలిగించారు.

### జుబ్లీ ఎన్నికల ప్రచారంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్

**రామారెడ్డి నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా టోలిచౌపులో ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజుతో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజా ధారణ పొందాయని, గత పది సంవత్సరాల దొరల పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచిన ప్రజలు, జూబ్లీహిల్స్ ఓటర్లు 30 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ రిజర్వేషన్ అమలయ్యే వరకు పోరాటం

**భిక్కనూరు అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** బీసీల 42 % రిజర్వేషన్ అమలు కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు మరియు ఉపాధ్యక్షులు గుడిసె చిన్న యాదగిరి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మహిళా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి మాట్లాడుతూ... రిజర్వేషన్ పెంపుదల కోసం దశల వారీగా ఆందోళనల కార్యక్రమాలు చేపట్టేందుకు రాష్ట్రం నాయకత్వం ఇచ్చిన కార్యచరణ పట్ల వారు సానుకూలంగా స్పందించమన్నారు. ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి మాట్లాడుతూ రిజర్వేషన్ పెంపుదల కోసం దశల వారీగా ఆందోళనల కార్యక్రమాలు చేపట్టేందుకు రాష్ట్రం నాయకత్వం ఇచ్చిన కార్యచరణ పట్ల వారు సానుకూలంగా స్పందించామన్నారు. ఆందోళనలో భాగంగా జనవరి చివరి వారంలో హైదరాబాదులో వేల వృత్తులు- కోట్ల గొంతుకలు అన్న నినాదంతో భారీ బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా పార్లమెంటు ముట్టడి ఉంటుందని, డిసెంబర్ మూడో వారంలో పల్లె నుండి పట్నం వరకు బీసీల బస్సు యాత్రలు ఉంటాయన్నారు. జనవరి చివరి వారంలో "వేల వృత్తులు- కోట్ల గొంతుకలు" అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయ భావాలు కలిగిన వారు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. త ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు వినీత, ఉపాధ్యక్షురాలు లావణ్య,యమున, శ్యామల, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పేరిట యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 5:** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం గోన్ గోపుల గ్రామం లోలి ఖ యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపు ఇందిరమ్మ ఇళ్ల పేరిట యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా - వాగులు, వంకలు, నదుల నుంచి ఇసుకను అక్రమంగా తోడేస్తున్న వైనం పేరుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా కానీ చేసేదంతా అక్రమ రవాణా. అనుమతులు లేకుండానే తీసుకుంటారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఇదంతా కాసుల వేట. ? గోను గోపుల శివారులోని ?? వాగు దీనికి వేదిక అవుతోంది. ట్రిప్పునకు రూ.4వేల నుంచి రూ.5వేలు : స్థానికంగా ఉన్న కొందరు రెవెన్యూ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అధికారుల పర్మిషన్ లేకుండానే అక్రమ ఇసుక తరలింపు . రోజుకు 15 ట్రాక్టర్లను పెట్టి పొక్లయిన్ (జెసిబి) ద్వారా ఇసుకను తోడేస్తున్నారు. ట్రాక్టర్ల ఇసుకను . ట్రాక్టర్‌దారులు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఒక ట్రిప్పు ఇసుకు పంపిణీ చేస్తే, బయట వ్యక్తులకు 10 ట్రిప్పులు అమ్ముకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రిప్పునకు రూ.4 వేల నుంచి రూ.5 వేలు తీసుకుంటున్నారు : ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయి. పొలానికి వెళ్లే రోడ్లతో పాటు ప్రధాన రహదారులు మరమ్మతులకు వస్తున్నాయి. తరలింపులో ట్రాక్టర్ డ్రైవర్లు పోటీ పడుతుండటంతో వాహనాల స్పీడ్‌కు అంతేలేకుండాపోతోంది. ఇది ప్రమాదాలకు కారణమయ్యే అవకాశముండడంతో డ్రైవర్ల కుటుంబాలతో పాటు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. రైస్ మిల్లులో ఉన్న ఇసుక డంపులపై తక్షణమే చర్య తీసుకోవాలి ఇసుక తరలింపును నిలిపివేయాలని కోరుతున్నారు.

## క్రీడలతోనే మానసిక దృఢత్వం: ఏసీపీ శ్రీనివాస్.

**ఎడపల్లి నవంబర్ 05(ప్రజాజ్యోతి):** యువకులు బాల్యం నుండే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని బోధన్ ఎసిపి శ్రీనివాస్ సూచించారు. బుధవారం బోధన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని జానకంపేట పోలీసు శిక్షణ కేంద్రంలో యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వచ్చిన మార్పులు, పోటీతత్వం కారణంగా విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారన్నారు. బాల్యం నుండే తనకు నచ్చిన క్రీడల్లో రాణించి భవిష్యత్తు నిర్దేశించుకోవాలని సూచించారు. నేడు ఎంతోమంది చిన్న గ్రామాల నుండి ప్రపంచ స్థాయి క్రీడలలో రాణిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లా నుండి కూడా ఈ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ విజయ్ బాబు, ఎస్సై ముత్యాల రమ, పలు గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.



# దక్షిణ కాశీలో కార్తీక శోభ

**భిక్కనూరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** భిక్కనూరు పట్టణంలోని సుప్రసిద్ధ స్వయంభు మహాలింగ క్షేత్రం దక్షిణ కాశీగా విరజిల్లుతున్నటువంటి శ్రీ సిద్ధ రామేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు సిద్ధగిరి శర్మ మాట్లాడుతూ.. 600 శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన స్వయంభు లింగ మహా క్షేత్రంలో ఏటేటా కార్తిక మాసంలో ఉత్సవాలు అంబరాన్ని అంటుతాయని, ఆలయానికి వచ్చే వివిధ రాష్ట్రాల, జిల్లాల భక్తులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా అన్ని ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని, ఈ ఆలయంలో మూలభావి యొక్క నీరు ప్రశస్తమైనదని, గంగా నదిలో స్నానం చేయలేని భక్తులు ఈ భావి నీరుతో స్నానం చేస్తే సకల పాపాలు పోతాయని ప్రతీతి అని తెలిపారు. బుధవారం పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై,స్వామివారిని భక్తిశ్రద్ధలతో సేవించి, దీప, దూప, నైవేద్యాలు సమర్పించి, అన్నా ప్రసాదాలు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు



చేయడం జరిగిందని, సాయంకాలం కోనేరులో లక్షదీ దీపాలంకరణ జరుగుతుందని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ... గత ఎన్నో సంవత్సరాలుగా ఆలయానికి ప్రశస్తమైన పేరు ప్రఖ్యాతలు ఉండడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరుగుతుందని, అదేవిధంగా ఇటీవల ఆలయ పునరుద్ధీకరణ చర్యల్లో భాగంగా కోనేరును పునరుద్ధరించడంతో ఆలయానికి కొత్త శోభ సంతరించుకుందని, భక్తులు, దాతలు ఎవరైనా ఉంటే ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్నయాదగిరి మాట్లాడుతూ.. వేములవాడ రాజన్న ఆలయానికి ఎంతటి ప్రశస్తి ఉందో అంతే దేటైనా గొప్ప దేవుడు సిద్ధ రామేశ్వరుడని ఆయన తెలిపారు.



# గాంధారి దత్తాత్రేయ ఆలయంలో ఘనంగా కార్తీక మాస పూజలు

**గాంధారి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):** గాంధారి దత్తాత్రేయ ఆలయంలో బుధవారం కార్తీక మాస పూజలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు స్వామివారి దర్శనార్థం ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో వేదఘోషల మధ్య పూజారులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నూనె దీపాలు వెలిగిస్తూ స్వామివారి కృపకు ఆకాంక్షించారు. ఆలయ పరిసరాలు భక్తిజనులతో కిటకిటలాడాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు.భక్తులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దత్తాత్రేయ స్వామి పూజలు చేయడం అత్యంత పుణ్యఫలదాయకమని, ప్రతి సంవత్సరం ఈ వేడుకలో పాల్గొనడం తమకు సంతోషాన్నిస్తుందని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేవీ డిపోను ఏర్పాటు చేయడానికి గిరిజన భూములు అవసరమా?

**రామారెడ్డి నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామంలో నేవీ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని నిర్మించడానికి ఈ గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ గ్రామం చుట్టూ ఉన్న 15 గిరిజన గ్రామాలు తమ భూములతో సహా ప్రతిదీ కోల్పోతాయి. దీనితో పాటు, ఈ చుట్టుపక్కల గ్రామాలలోని పోలవరం ప్రాజెక్టు భూనివాసులకు కూడా భూములు ఇవ్వబడ్డాయి. తమ భూమి నుండి నిర్మూలించబడిన గిరిజన ప్రజలు మరియు మైదానాలకు దగ్గరగా నివసించే గిరిజనులు ఇద్దరూ తమ భూములు మరియు ఇళ్లన్నింటినీ కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలను ఎంచుకుని గిరిజనులను అటవీ ప్రాంతాల నుండి తరిమికొట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. గిరిజనులు, హరిజనులు మరియు ఇతర పేద వర్గాల హక్కులు, భూములు, ఇళ్ళు మరియు పశు వులను లాక్కోవడానికి కుట్రగా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు దగ్గరగా ఉన్న చింతలపూడి ప్రాంతంలోని "బర్రెకొండ ఎర్రగుంటపల్లి బంధచెర్ల మరియు వెలగలపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూములు" నేవీ డిపో సెంటర్‌కు వస్తాయా?

రిజర్వ్ ఫారెస్ట్ భూములు కేంద్రానికి చెందినవి. రెండూ కేంద్ర అధికార పరిధిలో ఉన్నాయి. వేల ఎకరాల అటవీ భూములలో నేవీ డిపోకు అవసరమైన 1100 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడం కేంద్రానికి పెద్ద పని కాదు. మరియు ఏజెన్సీలోని గిరిజనుల భూములలో

**డిపో ఏర్పాటు యొక్క ఉద్దేశ్యం ఏమిటి...?**

ఇప్పటికే, దేశంలో ప్రాజెక్టుల అభివృద్ధి మరియు ప్రజా ప్రయోజనాల పేరుతో 1 కోటి మంది గిరిజనులు నాశనం చేయబడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ కారణంగా వేలాది మంది గిరిజన పిల్లలు తమ సహజ ఆవాసాలు మరియు జీవనోపాధిని కోల్పోయారు.

# రైతు ప్రభుత్వమైతే 20% తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

**భిక్కనూరు నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** భిక్కనూరు మండలంలో గత 15 రోజుల నుంచి తుఫాను ప్రభావంతో ఎండలు రాకపోవడం వల్ల రైతు పండించిన పంట ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేకపోవడంతో, రోడ్లపై ఆరబెడుతూ నానా కష్టాలు పడుతున్నారు. అందుకోసం రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న నాయకులు రైతు బాధను అర్థం చేసుకొని 17% తేమ కాకుండా 20% ఉన్నా కూడా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాల్సిందిగా మండల కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందు గారి జయపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి లింగారెడ్డి, జైపాల్ రెడ్డి, సాయి రెడ్డి, వెంకట్



# ముస్లిం సోదరులతో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ప్రచారం

**ఇందల్వాయి, నవంబర్ 05,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హైదరాబాదులోని జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ముస్లిం సోదరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారంలో పాల్గొన్న ఇందల్వాయి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుస్తున్నట్లు ఆయన ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించిన ఇస్రోజీవాడి బి ఆర్ ఎస్ కార్యకర్తలు

**కామారెడ్డి రూరల్ నవంబర్ 5 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం హైదరాబాదులో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు గత నెల 28న పరమపదించారు కావున ఇస్రోజీవడి గ్రామ బీరస్ కార్యకర్తలు మాజీ మంత్రి మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్త రాజు సిద్ధం స్వామి చిందం మల్లేష్ బుల్లె బాల మల్లు తదితరులు పాల్గొన్నారు



# త్రిలింగేశ్వరా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సివిల్ జడ్జి..

**నాగిరెడ్డిపేట్,నవంబర్05(ప్రజాజ్యోతి):** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో మహిమా న్విత శైవ క్షేత్రమైన త్రిలింగ రామేశ్వరాలయంలో బుధవారం ఎల్లారెడ్డి సివిల్ జడ్జి సుష్మ ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి,కార్తీకదీపం ఆరాధన మరియు ఆకాశ దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భార్గవ్ గౌడ్ కుటుంబ సభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



















